రైలు స్టేషను విడిచిపెట్టి అయిదు నిముషాలయింది.

మెల్ల మెల్లగా నత్తలా పాకుతున్న రైలు, రెండు నిముషాలు గడిచేసరికి వేగం పుంజుకుంది.

ఇంతకుముందాగిన స్టేషన్లో ఎక్కిన జనం యింకా కూర్చోడానికి స్థలం వెతుక్కుంటూ, సామాను సర్దుకుంటున్నారు.

"ఒరే! సుబ్బీ! ఆ బుట్టిలాతే!"

"ఒసేవ్! వెధవపీనుగా! ఏమిటి చూస్తున్నావే అటు, ఈ వంటి వెధవను పట్టుకో ఓసారి!"

"ఒరేయ్ ఆంజనేయులూ! ఆ సూటుకేసులు రెండూ పై బెర్తుమీద పెట్టు."

"చూడండి... ఒక పక్క కూర్చోడానికి జాగా లేక ఛస్తుంటే, ఈయనగారెవరో చక్కగా విష్ణుమూర్తిలా శయనించాడు."

# ఇదొక భారతం

## — తురగా జయశ్యామల

"లేపండి... లేపండి... ఈ రైలు ఆయనగా రొక్కరి సొత్తూ కాదు."

"ఒరేయ్ బుజ్జిగా! ఆ మరచెంబు గట్టిగా పట్టుకో... ఎక్కడా వదలకు వెధవా!"

"ఏమండీ... మీరు కొంచెం జరిగి కూర్చోండి... అందరం సర్దుకోవాలికదా!"

"ఒసే తాయారూ! నా జపమాల బుట్టలో పెట్టావూ?" ఎవరో గంగాభాగీరథీ సమానురాలైన బామ్మగారి అరుపు.

"ఆ! ఆ పెట్టాలెండి. యింట్లో పూజలు, జపాలు చాలక యిక్కడకూడానా..." ఆ తాయారమ్మ కోడలు కాబోలు... కొళ్లేటి వాంతాడులా సాగదీసింది.

"అబ్బా! పెట్టెతో వచ్చేలా కొట్టావుకదయ్యా... భోషాణంలా ఏమిటయ్యా ఆ పెట్టె...!" పాపం ఎవరి నెత్తో బొప్పి కట్టింది కాబోలు... బాధ భరించలేక అరిచాడు.

పెట్టెంతా నానాజాతి సమితిలా గొడవగానూ... పార్లమెంటు సమావేశంలా గందరగోళంగానూ వుంది.

పది నిముషాలు గడిచేసరికి... హడావుడి కాస్త సర్దు మణిగింది.

ఆ పక్కన కూర్చున్న హోటేమంచెవరో పిల్లవాడు... హాయిగా ఆరునొక్కరాగం ఆలాపిస్తున్నాడు.

ఆ మూల కూర్చున్న గంగాభాగీరథీ సమానురాలైన బామ్మగారు... ఆవిడ కోడలు తాయారు ఏదో వస్తువు యింటి నుంచి తెచ్చుకున్నామా, లేదా అనే విషయంలో అతి సీరియస్‌గా తర్జన, భర్జన పడిపోతున్నారు.

ఇంతలో ఓ పెద్దమనిషి... ఒక చేతిలో పెద్ద సూటు కేసూ, మరొక చేతిలో బ్రీఫ్‌కేసూ పుచ్చుకొని అక్కడకు వచ్చాడు. తన సీటు నెంబరుకోసం కాబోలు... అక్కడాగి నెంబర్లని చూశాడు.

'అమ్మయ్యా!' అనుకున్నా ఫీలింగు కన్పించిందతని ముఖంలో. ఆయన కూర్చోవలసిన సీటు నెంబరు అక్కడే వుంది. చేతిలో సూటుకేసు బెర్తుక్రింద పెడదామని చూస్తే... అప్పటికే అటు, యిటు సామానుతో నిండిపోయి వుంది. పైన పెడదామంటే అక్కడా సామాను నిండిపోయి వుంది.

ఒక్క క్షణం ఏమీ తోచనివాడిలా అటు, యిటు చూసి... చివరికి తిరిగి పై బెర్తుమీదకి దృష్టి సారించాడు.

పెద్దవి రెండు సూటుకేసులూ... ఒక బెడ్డింగు... రెండు ఎయిర్ బ్యాగ్‌లు!.. రెండు ప్లాస్టిక్ బుట్టలు... ఆ మూలగా పెద్ద అట్టపెట్టె... ఏదో టెలివిజన్ సెట్టులా వుంది... పైన నైలాన్ వైరుతో బిగించి వుంది.

ఆ పెట్టెతీసి క్రిందపెడితే... తన సూటుకేసూ, బ్రీఫ్‌కేసూ అక్కడ పెట్టొచ్చు అనుకుంటూ ఆ మూలగా వున్న పెట్టె ఎవరిదండీ! అనడిగాడాయన అక్కడ కూర్చున్న ఓ పెద్దమనిషిని.

"ఏదండీ..." ఆయన లేచి ఆ పెట్టెవంకోమారు చూసి, "అబ్బే, మాది కాదండి" అని కూర్చున్నాడు చేతిలోని చుట్ట నోట్లో పెట్టుకుని, రైలింజనులా గుప్‌గుప్‌న పొగ వదులుతూ.

"మీదయితే... కొంచెం తీసి క్రింద పెట్టుకో గలరా! నేను రేపుర్రాతికిగాని మా వూరు చేరను... లాంగ్ జర్నీ... ఆ మూలగా నా సామాను పెట్టుకుంటే రేపు దిగేవరకు యిబ్బంది వుండదు. పైగా నా రిజర్వేషను నెంబరు పై బెర్తుదే!" ఆ పక్కమరొకఆయనతో అన్నాడు.

"మాది కాదండీ... ఆ పెట్టె మీదాండీ!" ఆ పెద్ద మనిషీయనకు సమాధానం చెబుతూనే తన పక్కన కూర్చున్నాయనని అడిగాడు.

"ఊహూ..." గట్టిగా తలూగించాడాయన.

అలా... అలా... మరో రెండు నిముషాలలో, అక్కడ కూర్చున్న వారెవరిదీ కాదని తేలిపోయిందా పెట్టె.

ఒకరి కొకరుగా... అంచెలంచెలుగా... ఆ పెట్టెలో కూర్చున్న అందరికి ఈ వార్త పాకిపోయింది. ఒక్కొక్కరుగా వచ్చి... ఏదో జంతువుని 'జూ'లో చూసి నట్టుగా చూసి 'మాదికాదు' అంటూ వెడుతున్నారు.

ఒక పావుగంట గడిచేసరికి దాదాపు అందరూ ఆ పెట్టె తమది కాదనేవారే.

మరి ఎవరిదయి వుంటుంది?

అది ఒక టి.వి. ప్యాకింగు చేసే పెట్టెలా కన్పిస్తోందే గాని టి.వి. సెట్ వుందా అందులో... మరింకేదయినా వుందా?

"ఎవరినడిగినా ఎవరిదీ కాదంటున్నారు. అందులో ఏముందో... బాంబు లేదుకదా!" అంతవరకు మదిలో మెదులుతున్న సందేహాన్ని బయటపెట్టాడొకాయన.

"చెప్పలేమండి... రోజులెలా వున్నాయి. ఎక్కడ చూసినా బాంబు ప్రేలుళ్ళు... చావులే కదా ఈనాడు. రైళ్ళలోను... విమానాల్లోనూ... ఎక్కడ లేదనండి... స్వంత ఇంట్లో బాత్రూమ్‌నే పదిసార్లు పరికించి చూస్తేనేగాని వెళ్ళకూడదు సుమండీ! చెబుతూనే ఆ పెద్దమనిషి కిసకిస నవ్వాడు.

ఆ మాట వింటూనే స్థిమితంగా కూర్చున్న అందరి ముఖాల్లోనూ కలవరం కొట్టొచ్చినట్లుగా కన్పించింది.

"ఎందుకయినా మంచిది... దానిజోలికి వెళ్ళకండి!" అరిచారెవరో.

"బ్రీఫ్‌కేసుల్లో బాంబులు పెట్టి ఎయిర్‌పోర్టుల లోను... ప్లేన్లలోను... రైళ్ళలోనూ పెట్టేసి... తమది కానట్లుగా వెళ్ళిపోతున్నారు. ఈ మధ్య ఢిల్లీలో ట్రాన్సిస్టరు బాంబుల దురాగతాలెన్ని జరిగాయి. అలాగే, ఎవరన్నా అందులో బాంబు పెట్టిపోయా



డేమో... లేకుంటే, ఎవరూ ఆ పెట్టె తమదేనని ఎందుకు అనరూ?'' ఓ యువకుడు ఆవేశంగా అడిగాడు.

''ఓరి వాయనో...'' పాపం... గుండె దిటవులేని ఆ ఆడమనిషెవరో పెద్దగా అరిచి మూర్ఛపోయింది. వాళ్ళ వాళ్ళుకాబోలు అయ్యో అయ్యో అంటూ ఆమెకి ఉపచారాలు మొదలెట్టారు.

అక్కడ కూర్చున్న అందరి ముఖాల్లోనూ టెన్షన్, భయం నిండాయి.

ఏందుకయినా మంచిది. ఎవరి సామానువారు తీసుకొని లేవండి... ఎవరో అరిచారు.

ఒక్కదుటున అందరూ లేచారు.

''లేచిమాత్రం... పరుగెడుతున్న రైల్లోంచి ఎక్కడికి వెడతామండి...'' ఓ పెద్దమనిషి దీనాలాపన.

''అయ్యో... అయ్యో... ఎప్పటికయినా కృష్ణాతీరంలో... పెద్దాడి చేతుల్లో పోతానని ఆశపడుతున్నా


**ఏమ్మాయి... జీవితం యిక్కడే పూర్తి అవుతుందా?**

ఏమిటి?'' బామ్మగారి కంఠంలో వణుకుతో కూడిన ఆదుర్దా.

''అత్తయ్యా! మీ అబ్బాయిని... పిల్లలని వదిలి వచ్చాను... యింక ఈ జన్మకి అదే చివరి చూపు అయిందేమో...'' తాయారమ్మ గొంతులో ఏడుపు.

''మా నాన్నగారికి సీరియస్‌గా వుందంటే బయల్దే

**రాను... ఆయన్నింక స్వర్గంలోనే కల్సుకుంటానేమో...**




ఓ యువకుడి కళ్ళల్లో నీళ్లు.

"అయ్యో! యిదెక్కడి చావయ్యా బాబూ... అమ్మాయి పెళ్ళి సంబంధం ఖాయం చేసుకోడానికి వెడుతున్నాను. గత తొమ్మిది సంవత్సరాలుగా కాళ్ళరి గేలా తిరిగి కుదిర్చిన సంబంధం... పెళ్ళిమాట దేవు డెరుగు... అసలింటికి తిరిగి వెడతానా?" ఆ పెద్ద మనిషి బావురుమన్నాడు.

కొత్తగా పెళ్ళయి, భర్తదగ్గరకు వెడుతున్న ఓ అమ్మాయి వెక్కివెక్కి ఏడుస్తుంది.

అందరూ తలోరకంగా హాహాకారాలు చేస్తున్నారు.

అందరి ముఖాలు భయంతో... టెన్షన్‌తో ఎర్రగా పొంగిపోయినట్లయిపోయాయి.

కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూన్నా... మరీ బయట పడిపోతే... బొత్తిగా బావుండదేమోనని... అంతటి విపత్కర పరిస్థితిలో కూడా... నాగరికత ముసుగులో దాక్కొని... మేకపోతు గాంభీర్యం వహిస్తున్నారు కొందరు.


"ఓరి నాయనోయ్... యింటికాడ పెళ్ళాన్ని, పల్లురి పిల్లల్ని... లక్షలాస్తిని వదిలి వచ్చాను... యింక వారిని చూడడం!. ఆ డబ్బు అనుభవించలేనా దేవుడా?" చావు భయంతో ఏడుస్తున్నాడొకాయన.

"ఈ మధ్య మరీ యిటువంటి దారుణాలు పెరిగి పోయాయిలెండి. జనం ఎలా చచ్చేది. నాయకులుకి, నాయకులుకి మధ్య పగలుంటే వాళ్ళు వాళ్ళు తేల్చు కోవాలి... అంతేగాని, ఏమీ ఎరుగని మనలాంటి అమాయక ప్రజలను చంపడం దేనికి!" ఒకాయన తెగ ఆవేశపడుతున్నాడు.

"నాయనలారా", ఆ విషయాలన్నీ తర్వాత ముచ్చ టిద్దురుగాని, ముందు మన సంగతి తేల్చండి... లేకపోతే, యింకో క్షణంలో అందరూ హరీమంటా మేమో! ఓ తాతగారు ఏడుపు స్వరంతో అందర్ని బతిమాలుకున్నారు.

వీరి భయాలుతో... భావాలతో సంబంధం లేని రైలు పరుగెడుతూనే వుంది గమ్యంవేపు.

"అందరూ పెద్దగా రామనామ స్మరణ చేసుకోండి.

## ఉబ్బసనివారిణి హైదరాబాద్ చేపమందు



సర్వ ఉబ్బస రోగులకు గత 20 సంవత్సరములనుండియూ అపారమైన సేవచేసి రోగుల మన్ననలందు కొనుచున్న ప్రసిద్ధ డాక్టరు ఎస్.కె.వలీగారు గతంలోవలెనే ఈ సంవత్సరము కూడా మృగశిర కార్తె ప్రవేశ దినములైన 8-6-87వ తేదీ సోమవారం మరియు 9-6-87వ తేదీ మంగళవారము లలో ఉ.7 గంటల నుండి రాత్రి 7 గంటలవరకు ఈ దిగువ కనబరచిన స్థలములలో మందు డాక్టరు గారి ద్వారాను, వారి అసిస్టెంట్‌ల ద్వారాను యివ్వబడును. గాన రోగులు ఈ సదవకాశమును వారివారి మంచి కొరకు వినియోగించుకొనవలసిందిగా మనవి చేయుచున్నాము.

చేప మందు చికిత్స రుసుము రు.30-00. అదనపు నాలుగు వారముల చికిత్స రుసుము రు.30-00లు అదనము.

### : మందు ఇవ్వబడు స్థలములు :

1. శ్రీకాకుళం : రాజా లాడ్జింగ్, జి.టి.రోడ్, ఫోన్: 297
2. విజయనగరం : హోటల్ శ్రీలక్ష్మి, ఎం.జి.రోడ్, ఫోన్: 3106
3. విశాఖపట్నం : హోటల్ ఆనంద్, జగదాంబ బిల్డింగ్, ఫోన్: 63105
4. కరీంనగర్ : ప్రకాష్ లాడ్జి, మార్కెట్ రోడ్, ఫోన్: 2420
5. వరంగల్లు : విజయా లాడ్జి, రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్: 4142
6. ఖమ్మం : హోటల్ కిన్నెర, బస్‌స్టాండ్ వద్ద, ఫోన్: 8369
7. కాకినాడ : ద్వారకా లంచ్‌హోమ్, మెయిన్‌రోడ్
8. రాజమండ్రి : శాంతి నివాస్, మెయిన్‌రోడ్
9. ఏలూరు : వసంతమహల్, జి.ఎన్.టి.రోడ్, ఫోన్: 1080
10. విజయవాడ : హోటల్ నవయుగ, ఆర్.టి.సి. బస్‌స్టాండు ఎదుట ఫోన్: 77677
11. గుంటూరు : శ్రీ అజంతా లాడ్జి, సరస్వతి పిక్చర్ ప్యాలెస్ ఎదురుగా, ఫోన్: 21185
12. ఒంగోలు : హోటల్ రాజధాని, ట్రంకు రోడ్డు, సంతపేట ఫోన్ : 2801
13. తెనాలి : నవీనా లాడ్జి, పాతబస్‌స్టాండ్, మారీసుపేట
14. మాచర్ల : ప్రశాంతి లాడ్జి, రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్:148
15. నరసరావుపేట : వెంకటేశ్వర లాడ్జి, తాలూకా ఆఫీసు ఎదుట
16. నెల్లూరు : రాఘవ విహార్, ఎ.సి.సుబ్బారెడ్డిగారి బిల్డింగ్ వద్ద
17. తిరుపతి : గోకుల లాడ్జి, టి.టి.డి.బస్‌స్టాండ్ ఎదుట, 33టి.పి.ఏరియా
18. చిత్తూరు : ఎం.ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్, ఫోన్: 2492
19. కడప : ద్వారకా లాడ్జి, ఏడురోడ్లవద్ద
20. కర్నూలు : చంద్రా లాడ్జి, పార్కురోడ్

*గమనిక: డాక్టర్ గారిని సంప్రదించదలచినవారు గుంటూరు సెంటర్‌నందు కలువవచ్చు*

ARUNA

డాక్టర్ ఎస్.కె.వలీ (రిజిష్టర్డు నెం. 413)
పోరుమామిళ్ల (పోస్టు) కడప జిల్లా (ఆంధ్రప్రదేశ్) పిన్: 516193

ఏదో క్షణంలో ముక్తిమోక్షం వస్తాయి. హరేరామ హరే రామ... రామరామ హరేహరే! అంటూ ఆ భక్తు డెవరోగాని, నిబ్బరంగా రామనామస్మరణలో లీన మయ్యాడు.

ధన్యజీవి.

"బాబూ! చెయినులాగి రైలాపేయండి... క్రింద కైనా దిగిపోదాం! అప్పడే నిద్రలోంచి లేచినట్లుగా అరిచా రెవరో.

"అవునవును... ఆ పని చెయ్యండి... ఎందుకింత వరకు తట్టలేదు... యిప్పడయినా ఆలస్యం లేదు... చెయిన్ లాగి రైలాపేయండి!" అందరూ ముక్త కంఠంతో అరిచారు.


"అయ్యయ్యో! యిక్కడాపకండి. క్రింద నది వుంది. యిక్కడ రైలాగితే అందరం అందులోకి దూకి చావాలి!" అంటూ పెద్దగా కేకపెట్టాడు.

చెయిన్ లాగబోయినతని చేతులు ఆగిపోయాయి.

ఇంతలో ఒకతను అందరిని తోసుకుంటూ, తోసు కుంటూ అక్కడకు వచ్చాడు.

అతను చూడడానికి పల్లెటూరి మనిషిలా వున్నాడు. పైకి మడిచి కట్టుకున్న లుంగీ... తలకు చుట్టుకున్న గళ్ళ తువ్వాలు... కాషాయి రంగు తిరిగిన ముతకనేత చొక్కా... చేతిలో సగం కాలిన బీడీ.

అందరూ ఏదో ప్రమాదం ముంచుకు వస్తున్నటు ... సామాను సర్దుకుంటున్నారు ఆదుర్దాగా.




"బ్బాబ్బాబు... తొందరగా ఆపండి... ఎవరి మూటాముల్లె వారు పుచ్చుకొని దిగిపోదాం!" బామ్మ గారు ప్లాస్టిక్ బుట్ట... మరచెంబు చేతిలోకి తీసు కొన్నారు.

హఠాత్తుగా అందరూ నిద్రలోంచి లేచినట్లుగా... గబగబ ఎవరి సామాను వారు చేతుల్లోకి తీసుకో సాగారు.

ఒకతను అందరినీ తప్పించుకుని, చెయిన్‌లాగి రైలా పాలనే ప్రయత్నంలో అటు కదిలాడు.

సరిగ్గా అదే సమయానికి రైలొక బ్రిడ్జి మీదకు వచ్చింది.

ఎవరో కిటికీలోంచి బయటకు చూశారు... క్రింద సుళ్ళు తిరుగుతూ ఏదో నది పారుతూంది.

"ఏటయింది!" పక్కనున్న ఎవరినో అడిగా డాసామి.

"యింకా ఏమిటి?" అని అడగడంలోనే వున్నావా?

తొందర తొందరగా దిగాలి... ఆ పెట్టెలో బాంబు వుంది. ఏ క్షణంలోనయినా అది పేలవచ్చు. అతను చెబుతూ పెట్టెను చూపించాడు.

ఆ ఆసామి అటుచూశాడు. అక్కడ టి.వి. సెట్ పెట్టుకునే పెద్ద అట్టపెట్టె వుంది.

"అదేనా?" అడిగాడు.

"అదేనయ్యా బాబూ!"

ఆ ఆసామి ఒక్కసారిగా కిసుక్కున నవ్వాడు.

ఆ పక్కనే వున్నతనికి అతని నవ్వుచూసి, చాచి లెంపకాయ కొట్టాలనిపించింది.

"పిచ్చి పట్టిందా? నవ్వుతావేమిటయ్యా?" గొంతు చించుకుని అరిచాడు.

"అందులో బాంబు వున్నాదని ఎవరు సెప్పారండి!" నవ్వాపుకొని తాపీగా ప్రశ్నించాడు ఆ ఆసామి.

"ఎవరేనా చెప్పాలా ఏమిటి? ఆ పెట్టె యిక్కడున్న ఎవరిదీ కాదంటున్నారు. అందులో ఏ టెర్రరిస్టో బాంబు పెట్టి... అక్కడ వుంచి చల్లగా జారుకున్నాడు. అర్థమైందా?"

ఆ ఆసామి మళ్ళీ హి...హి... అని నవ్వాడు.

"నీ నవ్వు తగలెయ్య... అవతల చావు ముంచు కొస్తుంటే, నవ్వేలా వస్తోంది... నీ చావు నువ్వు చావు...!" ఆ పక్కనున్న వ్యక్తి కసిగా అనుకుంటూ అటు తిరిగిపోయాడు.

"ఆ పెట్టె నాదేనయ్యా!" ఆ ఆసామి తాపీగా చెప్పాడు.

"ఏమిటీ!" అందరూ ఒక్కసారిగా అతనివేపు చూశారు.


చెయిన్‌లాగి రైలాపుదామని అటువెళ్ళిన ఆ వ్యక్తి కూడా ఆగిపోయాడు.

"అవును బాబయ్యా! ఆ పెట్టె నాదే... అందులో ఏటీ నేదు. పట్నంలో నా ఇంటి దానికి... పిల్లలకు కొన్న వస్తువులు... ఓ షాపులో ఖాళీపెట్టె అడిగి అందులో యేసుకొన్నానయ్యా!" ఆ ఆసామి నవ్వుతూ చెప్పాడు.

"మరి... అందరం యింత కంగారుపడి హడలి ఛస్తుంటే ఎక్కడ వున్నావయ్యా... చెప్పక్కర్లేదా?" ఓ పెద్దాయన గట్టిగా అరిచాడు.

"నాకేం తెలుసండయ్యా! కడుపు నొప్పివస్తే... దొడ్లోకి పోయి వచ్చిన!" అన్నాడు.

"ఓరి! నీ కడుపు నొప్పి తగలడ... చంపావు కదరా!" ఎవరికివారే మనసులో అనుకుంటూ... ఆనందంగా ఉస్సురంటూ ఎక్కడి వారక్కడే చతికిల బడ్డారు.




కొమ్మనాపల్లి గణపతిరావు
నవల
అగ్నిశ్వాస
త్వరలో ప్రారంభం